క్లుప్తంగా

అంబికా సంస్థల విరాళం రూ.10 లక్షలు


సీఎం చంద్రబాబుకు చెక్కు అందిస్తున్న అంబికా కృష్ణ

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వరద నష్ట నివారణకు ప్రభుత్వాలు చేసే సాయానికి తమవంతు రూ.10 లక్షల విరాళం అందించినట్టు నగరానికి చెందిన అంబికా సంస్థల అధినేత అంబికా కృష్ణ తెలిపారు. అంబికా దర్బార్ బత్తి (అంబికా సంస్థలు) తరపున ఏపీకి రూ.5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించామని, తెలంగాణకు రూ. 5 లక్షల చెక్కును ఉపముఖ్యమంత్రి మల్లు బట్టివిక్రమార్కను తమ సంస్థ డైరెక్టర్ అంబికా హనుమ హైదరాబాదులో అందించినట్టు పేర్కొన్నారు.

కొల్లేరు రోడ్డుపై రాకపోకలు బంద్

ఏలూరు రూరల్ : కొల్లేరు గ్రామాలకు రాకపోకలు గురువారం పూర్తిగా నిలిచిపోయాయి. గుడివాకలంక ప్రధాన రోడ్డుపై వరదనీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. కొనిచోట్ల రెండు నుంచి నాలుగు అడుగుల ఎత్తులో నీరు రోడ్డు పై నుంచి వేగంగా ప్రవహిస్తోంది. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా మాదవపురం సమీపంలో పోలీసు, రెవెన్యూ అధికారులు పహారా కాస్తూ కార్లు, లారీలు, ద్విచక్ర వాహనాలను నిలిపేస్తున్నారు. ఈ చర్యతో కొల్లేరు గ్రామాల ప్రజలకు ఏలూరు నగరంతో సంబంధం తెగినట్లైంది. వరదనీటితో ఇప్పటికే కొల్లేరు గ్రామాల చుట్టూ వరదనీరు ప్రవహిస్తోంది. వరద మరింత ఉధృతమైతే సరస్సులోనికి నీటి ప్రవాహం పెరిగి గుడివాకలంక, కొక్కిరాయిలంక, ప్రత్తికోళ్లలంక, పైడచింతపాడు గ్రామాల్లో డ్రెయిన్లు, లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి వరదనీరు ప్రవేశిస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాతి వేళల్లో నిద్రపోకుండా బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్ల దీస్తున్నారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి


నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): అన్ ఎయిడెడ్ అధ్యాపకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని స్థానిక అశోక్ నగర్ ఎస్‌పీడీబీటీ అన్ ఎయిడెడ్ అధ్యాపకులు డిమాండ్ చేశారు. గురువారం గురుపూజోత్సవం సందర్భంగా ఎస్‌పీడీబీటీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటం సాక్షిగా నిరసన వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల నుంచి మన ప్రభుత్వాలు ఎయిడెడ్ వ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేసి నిర్వీర్యం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని జీతాలతో దుర్భరమైన జీవితాలని అనుభవిస్తున్నామని, ప్రభుత్వాలు లేదా విద్యాశాఖ అధికారులు తమను పట్టించుకోవడం లేదని వాపోయారు. అన్ ఎయిడెడ్ అధ్యాపకుల సర్వీసును క్రమబద్ధీకరించి, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, మినిమం టైం స్కేల్‌ను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అన్‌ఎయిడెడ్ లెక్చరర్లు టి.ప్రేమ్ కుమార్, డి.రమేష్, ఎ.జయశంకర్, డి.అంబేద్కర్, డి.నాని బాబు, ఎస్ సుబ్బారావు, బి.లక్ష్మీ కుమారి, ఎం మమతా కుమారి, ఎం ప్రవల్లిక పాల్గొన్నారు.

ఉత్తమ గురువులకు సత్కారం


ఏలూరు జెడ్పీ కార్యాలయంలో గురుపూజోత్సవం సందర్భంగా ఓ ఉపాధ్యాయుడికి పీఎఫ్ బ్యాలెన్స్ షీట్‌ను అందజేస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి

సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఏలూరు జెడ్పీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను అధికారులు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. - ఏలూరు (ఆర్‌ఆర్‌పేట)


ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు స్వీకరిస్తున్న ప్రధానోపాధ్యాయులు కె.సోమసుందర్, ఎస్‌కే నాగూర్‌మీరా సాహెబ్, గుజ్జు నాగసుధ, గొల్లపల్లి రామారావు, టి.ప్రభాకరరావు, బండి వెంకటేశ్వరరావు, సీహెచ్ జయరాజు, ఎన్.వెంకటరత్నం, టి.వరలక్ష్మి, జీసీఎన్‌వీఎస్ కృష్ణారావు


కె.వెంకటేశ్వరరావు, పి.వెంకటరమణ, సీహెచ్ సాల్మన్‌రాజు, రాయపూడి వెంకటరమణ, వి.రామోజీరావు, కె.పరమానందం, పి.బేబిసారమ్మ, సీహెచ్ పిచ్చోడు, వహీదా బేగం, కె.మంజుల


అత్యధిక విద్యార్థులను చేర్చుకున్న పాఠశాలల హెచ్‌ఎంలు కేపీడీటీ హైస్కూల్ హెచ్‌ఎం, ఏలూరు, గరల్స్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం, కామవరపుకోట, గరల్స్ జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం, ఆగిరిపల్లి

నూరుశాతం హాజరు: టీ.మురళీమోహన రావు, గంగన్నగూడెం

సైన్స్ ప్రదర్శనలో ప్రతిభ: ఎం.రామకృష్ణ, కోరుకొల్లు హైస్కూల్


టెన్త్‌లో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించిన పాఠశాలల హెచ్‌ఎంలు ఏపీఆర్‌జీహెచ్‌ఎస్ ప్రిన్సిపాల్, నాగిరెడ్డిగూడెం.. ఏపీరెసిడెన్సీ గరల్స్ హైస్కూల్ ప్రిన్సిపాల్, ముసునూరు.. ఏపీఆర్ బాయ్స్‌స్కూల్ ప్రిన్సిపాల్, అప్పలరాజుగూడెం.. కేజీబీవీ ప్రిన్సిపాల్, వేలేరుపాడు.. జెడ్పీహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు, వీరమ్మకుంట.. జీటీడబ్ల్యూహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు, లంకలపల్లి

ఘనంగా గురుపూజోత్సవం

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నగరంలో గురువారం పలు విద్యా సంస్థల్లో గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులను ఉన్నత స్థానాల్లో నిలిపే విధంగా వారికి మార్గనిర్దేశనం చేసిన గురువులను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గుత్తా గిరిబాబు మాట్లాడుతూ విద్యార్థిని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుని పాత్ర అద్వితీయమని, సమాజ నిర్మాణానికి ఉపాధ్యాయుడు మూలస్తంభమని కొనియాడారు. వైస్ ప్రిన్సిపాల్ ఎం రాంబాబు, అధ్యాపకులు ఎం కృష్ణ మాట్లాడారు. ఎస్‌బీఐ బజార్ బ్రాంచ్ సిబ్బంది ప్రిన్సిపాల్‌ను శాలువాతో సత్కరించారు. అధ్యాపకులు ఎస్ పరమేశ, కె.రమేష్, ఎం విజయ్ కుమార్, టీవీఎస్ పద్మావతి, టీవీ దుర్గాప్రసాద్, పీఆర్ కావ్య శ్రీ, ఎస్ సుష్మలత, డి.సుజాత పాల్గొన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో కో ఆర్డినేటర్ ఎం విజయ్ కుమార్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ చేతులమీదుగా మొక్కలు నాటించారు.

ఏఆర్‌డీజీకేలో..

స్థానిక లక్ష్మీవారపు పేట ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య నగరపాలక ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి ఎం అజయ్ బాబు గురుపూజ విశిష్టతను వివరించారు. సోషల్ వర్కర్ గొంతిన రామకృష్ణ మాట్లాడుతూ బాబురావు మాస్టర్ ఉత్తమ ప్రమాణాలతో విద్య అందించడంతో పాటు అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రిటైర్డ్ హెడ్ మాస్టర్ ఒబిలిశెట్టి బాబురావు, సంగీత ఉపాధ్యాయురాలు నున్న వెంకట గంగాభవానిలను పూర్వ విద్యార్థులు దుస్సాలువా, బొకేలతో ఘనంగా సత్కరించారు.


ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొక్క నాటుతున్న ప్రిన్సిపాల్ గిరిబాబు



ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏఆర్‌డీజీకే పాఠశాలలో రిటైర్డ్ ఉపాధ్యాయులను సత్కరిస్తున్న పూర్వ విద్యార్థులు

కస్తూరిబా నగరపాలక బాలిక కోన్నత పాఠశాలలో..

ప్రధానోపాధ్యాయురాలు జి.సునీత మాట్లాడుతూ జల్లా వీరభద్రరావు ఏలూరులో ఉన్న అన్ని ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయుడుగా సేవలందించి, ఎందరో విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దారని కొనియాడారు. వీరభద్రరావు ఆధ్వర్యంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిటైర్డ్ డీవైఈఓ వి.బాపూజీ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు మాణిక్యం, శాంతమ్మ, బాబురావు,రిటైర్డ్ పీడీ ఎస్ఎస్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

సత్రంపాడు ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో..

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామచంద్ర ఇంజినీరింగ్ కళాశాల అకడమిక్ డీన్ ఎస్ సుబ్రహ్మణ్య శర్మ, లక్షిత్ ఇంటర్నేషనల్ సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ కె.లోకేష్, ఐటీఐ ప్రధానాధికారి పి.రజిత మాట్లాడారు. ఐటీఐ విద్యార్థులు పరిశ్రమలకు కావాల్సిన విధంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటే ఉన్నత ఉద్యోగావకాశాలు లభిస్తాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి అధికారి సీహెచ్ మధుభూషణరావు, సెట్‌వెల్ అధికారి ప్రభాకర్, నేషనల్ కెరీర్ సర్వీస్ యంగ్ ప్రొఫెషనల్ ప్రవీణ్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఏలూరు (టూటౌన్): స్థానిక దొండపాడులోని పరవర్తన్ దివ్యాంగుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పలువురు ఉపాధ్యాయులను సన్మానించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ జి.ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరివర్తన్ పాఠశాల 16 ఏళ్లుగా 10వ తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమని అన్నారు. ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ బదిర విద్యార్థులకు విద్యాబోధన చాలా కష్టంతో కూడుకున్న పని అని, ఐనా సమర్థవంతంగా ఎదుర్కొని అభివృద్ధి సాధించగలుగుతున్నామని చెప్పారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉత్తమ ఉపాధ్యాయులు బి.లక్ష్మీ అనిత, పి.సాంబమూర్తిలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డీఈడీ విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

వట్లూరులోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులంలో..

చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సీహెచ్ సూర్యచక్రవేణి, చైల్డ్ రైట్ కమిషన్ సభ్యులు జె.రాజేంద్ర ప్రసాద్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ ఆనంద్ ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీరాణిని అతిథులు, ఉపాధ్యాయులు చేతులు మీదుగా సన్మానించారు.


ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): కస్తూరిబా స్కూల్‌లో హెచ్‌ఎం సునీతను సన్మానిస్తున్న అతిథులు


ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): ఏలూరు ఐటీఐ కళాశాలలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ పి.రజిత


ఏలూరు (టూటౌన్): పరివర్తన్ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం


ఏలూరు (టూటౌన్): గురుకులంలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న అధికారులు

ఘంటా ప్రసాద్ రాజీనామా

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): వైఎస్సార్‌సీపీ బీసీ సెల్ ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఘంటా ప్రసాదరావు తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు పార్టీ అధినేతకు పంపిన లేఖను గురువారం పత్రికలకు విడుదల చేశారు. వ్యక్తిగత కారణాల రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. తన సేవలను గుర్తించి తన భార్యకు జెడ్పీటీసీగా పోటీచేసే అవకాశం కల్పించి, ఆ తర్వాత జెడ్పీ చైర్‌పర్సన్‌గా అవకాశం కల్పించడంపై కృతజ్ఞతలు తెలిపారు.

సీపీఎం ఉద్యమ నిర్మాతల్లో ఒకరు ఆర్‌ఎస్



సీపీఎం కార్యాలయంలో ఆర్‌ఎస్ మృతికి సంతాపం

ఏలూరు (టూటౌన్): రుద్రరాజు సత్యనారాయణ రాజు (ఆర్‌ఎస్) మృతికి సీపీఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది. ఈ మేరకు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా సీపీఎం నిర్మాతల్లో ఒకరిగా కామ్రేడ్ ఆర్‌ఎస్ ఉన్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, సీపీఎం శాసన సభా పక్ష నేతగా, పార్టీ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శిగా, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఆర్‌ఎస్ పనిచేశారని తెలిపారు. నరసాపురం, పాలకొల్లు, చించినాడ తదితర ప్రాంతాల్లో జమీందారీలకు వ్యతిరేకంగా పేదల పక్షంగా నిలబడి భూపోరాటాలు నిర్వహించారని వివరించారు. ఆర్‌ఎస్ అనారోగ్యంతో తన 98వ ఏట గురువారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఆయన తన కుమార్తె ఇంట్లో కన్ను మూశారని తెలిపారు. పార్టీ భీమవరం కార్యాలయంలో ఆర్‌ఎస్ మృత దేహాన్ని సందర్శన కోసం ఉంచారని, శుక్రవారం ఉదయం ఆయన స్వగ్రామం చించినాడలో అంత్యక్రియలు నిర్వహిస్తామని రవి వివరించారు. ఆర్‌ఎస్ మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

పార్టీ జిల్లా కార్యాలయంలో..

ఏలూరు పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏలూరు నగర కమిటీ కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన సంతాప సభ నిర్వహించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు పీవీ నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

సంతాపాలు

ఆర్‌ఎస్ మృతికి ఏలూరు జిల్లా సీఐటీయూ కమిటీ సంతాపం వ్యక్తం చేసింది. ఈమేరకు జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ లింగరాజు, డీఎన్‌వీడీ ప్రసాద్‌లు ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌ఎస్ మృతికి ఏపీ రైతు సంఘం జిల్లా కమిటీ తరపును సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ సంతాపం వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యుడు డేగ ప్రభాకర్ నాయకులు పేర్కొన్నారు.

విజయవాడకు ఆహార పదార్థాల తరలింపు


వరద బాధితులకు ఆహారం, వాటర్ బాటిల్స్ అందిస్తున్న రైతు సంఘం నాయకులు

ఏలూరు (టూటౌన్): ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి గురువారం 70 వేల మందికి ఆహారం పంపించినట్టు నగరపాలక సంస్థ కమిషనర్ ఎ.భాను ప్రతాప్ తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉదయం 25 వేల మందికి అల్పాహారం, మధ్యాహ్నం 35 వేల మందికి, సాయంత్రం 35 వేల మందికి భోజనం పంపించినట్టు చెప్పారు. బాధితులకు కార్పొరేషన్ నుంచి గత నాలుగు రోజులుగా సహాయ కార్యక్రమాలు ముమ్మరంగా చేస్తున్నట్టు తెలిపారు. కో ఆప్షన్ సభ్యుడు ఎస్‌ఎంఆర్ పెద బాబు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

రైతు సంఘం ఆధ్వర్యంలో ఆహారం పంపిణీ

కృష్ణాజిల్లా తోట్లవల్లూరు మండలంలోని పలు గ్రామాల్లో వరద బాధితులు రెండు వేల మందికి పులిహోర ప్యాకెట్స్, వాటర్ బాటిల్స్ ఏపీ రైతు సంఘం ఏలూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అందజేసినట్టు ఆ సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ తెలిపారు. రైతు సంఘం తన వంతు సాయం అందించామన్నారు. సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఆకర్షణీయంగా వినాయక విగ్రహాలు

ఏలూరు నగర ప్రధాన కూడళ్లల్లో వివిధ ఆకృతుల్లో వినాయక విగ్రహాలు ఆకట్టుకుంటున్నాయి. వినాయక చవితిని పురస్కరించుకుని స్వామివారి విగ్రహాలను అమ్మకానికి సిద్ధం చేశారు. మట్టి, ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారైన విగ్రహాలను సైజులను బట్టి రూ.200 నుంచి రూ.30,000 వరకు విక్రయిస్తున్నారు.

- సాక్షి ఫొటోగ్రాఫర్ / ఏలూరు





